



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 219

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

ఆదివారం 7 జనవరి 2024


## వైసీపీ నేతలు అందె వెంకట ప్రసాద్, పల్నాటి నాగేశ్వరరావుతోపాటు 100 కుటుంబాలు టిడిపిలో చేరిక



**మంగళగిరి,కలంకౌంటర్ :** తెలుగుదేశం పార్టీ పిలుస్తోంది రా..కదలిరా.. అంటూ వైసీపీ నేతలంతా టిడిపిలో చేరేందుకు క్యూ కడుతున్నారు. జగన్ పని అయిపోయింది, వైసీపీ దారుణ పరాజయం ఖాయమని తేలడంతో కీలక వైసీపీ నేతలంతా టిడిపిలో చేరుతున్నారు. ముఖ్య వైసీపీ నాయకులు పార్టీని వీడటంతో మంగళగిరి వైసీపీ పూర్తిగా ఖాళీ అవుతుంది. ఉండవల్లి నివాసంలో శనివారం మంగళగిరికి చెందిన వైసీపీ నేతలైన ప్రముఖ వ్యాపారవేత్త అందె వెంకట ప్రసాద్, కాజ పిఎసిఎస్ మాజీ చైర్మన్ పల్నాటి నాగేశ్వరరావు లతోపాటు మరో 100 కుటుంబాలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, వైసీపీ నాయకులు టిడిపిలో చేరారు. వీరందరినీ నారా లోకేష్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మంగళగిరి నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి అంతా కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీలో అన్నివర్గాలకు సముచిత స్థానం లభిస్తుందని, ఇప్పటికే పార్టీకోసం పనిచేస్తున్న నేతలను కలుపుకొని రాబోయే రోజుల్లో టిడిపి విజయానికి కృషిచేయాలని కోరారు. అంతకు ముందు మంగళగిరి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. తెలుగుదేశం జెండాలు కట్టిన కార్లు, బైకులతో ప్రదర్శనగా బయలుదేరి వచ్చారు. యువగళం పాదయాత్రతో నవ్యాంధ్రకి నవశకం లిఖించిన నారా లోకేష్, మంగళగిరిలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. తటస్థ ప్రముఖులతో భేటీ అవుతూ మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నారు. యువగళంతో సృష్టించిన ప్రభంజనంతో లోకేష్ నాయకత్వంలో పనిచేసేందుకు వివిధరంగాల ప్రముఖులు, వైసీపీ నేతలు క్యూ కడుతున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మంగళగిరి నియోజకవర్గం సమన్వయకర్త నందం అబద్దయ్య, నియోజకవర్గం పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాస్ రావు, మంగళగిరి రూరల్ మండలం అధ్యక్షుడు తోట పార్థసారథి, మండల ఉపాధ్యక్షుడు కొమ్మా సుకుమార్, మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, రంగిసెట్టి నరేంద్ర ( బాబి ), కాజా గ్రామ పార్టీ అధ్యక్షుడు పళ్ళబోతుల శ్రీనివాస రావు, ఆత్మకూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటి వెంకట్రావు, కాజా గ్రామ ప్రధాన కార్యదర్శి నంబూరు సాల్మన్ రవి, డాక్టర్ మునగపాటి వెంకటేశ్వర రావు, గండికోట విగ్రాఘవులు, విన్నకోట శ్రీనివాస రావు, తాత కోటయ్య, తోట సాంబశివరావు, సుంకర రఘుపతి, గాదె లక్ష్మా రెడ్డి, ఉయ్యూరు సాంబి రెడ్డి, రామకృష్ణా రెడ్డి, లెనిన్ రెడ్డి, దానబోయిన రామరాజు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి నివాసానికి షర్మిల... కొడుకు వివాహ పత్రిక అందజేత

● అట్లూరి ప్రియతో షర్మిల తనయుడు రాజారెడ్డి వివాహం ● ఈ నెల 18న నిశ్చితార్థం... ఫిబ్రవరి 17న వివాహం ● రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లి పెళ్లి పత్రికను అందించిన షర్మిల



**తెలంగాణ, కలంకౌంటర్ :** ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన వైఎస్ షర్మిల శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి... తన కుమారుడి పెళ్లికి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి నివాసంలో ఆయనను కలిసిన షర్మిల... తన తనయుడు రాజారెడ్డి ఎంగేజ్‌మెంట్, వివాహానికి ఆహ్వానించారు. ఈ మేరకు ఆమె పెళ్లి పత్రికను ముఖ్యమంత్రికి అందించారు. ఈ నెల 18న అట్లూరి ప్రియతో షర్మిల తనయుడి నిశ్చితార్థం... ఫిబ్రవరి 17న వివాహం జరగనున్నాయి. ఈ నేపథ్యంలో షర్మిల పలువురికి వివాహ ఆహ్వాన పత్రికను అందిస్తున్నారు. ఇటీవల ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద తొలి ఆహ్వాన పత్రికను ఉంచి.. తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశీస్సులు తీసుకున్నారు. ఆ తర్వాత తన సోదరుడు, ఏపీ సీఎం జగన్‌ను కలిసి పెళ్లికి ఆహ్వానించారు. ఇప్పుడు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి పత్రికను అందించారు.

## పారిశుధ్య కార్మికుల సంఘాల ప్రతినిధులతో రాష్ట్ర సచివాలయంలో మంత్రుల బృందం సమావేశం





**వెలగపూడి,కలంకౌంటర్ :** రాష్ట్ర వ్యాప్తంగా పురపాలక సంఘాలు, కార్పొరేషన్ల పరిధిలో పనిచేసే పారిశుధ్య కార్మికుల సమ్మె నేపథ్యంలో వారి డిమాండ్లపై మరోసారి చర్చించేందుకు సంబందిత సంఘాల ప్రతినిధులతో శనివారం రాష్ట్ర సచివాలయంలో మంత్రుల బృందం సమావేశమైంది. ఈ సమావేశంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్య నారాయణ, ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, సిడిఎంఎ కోటేశ్వరరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ విసి & ఎండి గంధం చంద్రుడు తదితర అధికారులు పాల్గొన్నారు. అదే విధంగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ పరిధిలో పనిచేసే పలు కార్మిక సంఘాల ప్రతినిధులు, రాష్ట్ర మున్సిపల్ ఉద్యోగుల సంఘాల నాయకులు వి.రవి కుమార్, ఎ. రంగనాయకులు, కె. ఉమామహేశ్వర రావు, జి.రఘురామరాజు, బాబా ఫక్రుద్దీన్, వరప్రసాద్, కె. శ్రీనివాసరావు, ఆర్.సత్యం, ఇ. మధుబాబు తదితరులు ఈ సమావేశం లో పాల్గొన్నారు.

## షర్మిల కాంగ్రెస్ లో చేరడం వెనుక చంద్రబాబు హస్తం ఉంది: సజ్జల రామకృష్ణారెడ్డి

● షర్మిల వల్ల వైసీపీకి నష్టం లేదన్న సజ్జల
● ఏపీలో కాంగ్రెస్ కు భవిష్యత్తు లేదని వ్యాఖ్య షర్మిలకు ఎక్కడి నుంచైనా పోటీ చేసే హక్కు ఉందని వెల్లడి ...



**విజయవాడ, కలంకౌంటర్ :** వైఎస్ షర్మిల కాంగ్రెస్ లో చేరడం ఏపీ రాజకీయాల్లో వేడి పుట్టిస్తోంది. షర్మిల ప్రభావం వైసీపీ మీద ఎంత వరకు ఉంటుందనే అంశంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. షర్మిల కాంగ్రెస్ లో చేరడం వెనుక టీడీపీ అధినేత చంద్రబాబు హస్తం ఉందని చెప్పారు. ఆమె కాంగ్రెస్ లో చేరడం వల్ల వైసీపీకి ఎలాంటి నష్టం లేదని అన్నారు. ఏపీలో కాంగ్రెస్ కు భవిష్యత్తు లేదని... ఆ పార్టీని తాము పట్టించుకోబోమని తెలిపారు. షర్మిలకు ఎక్కడి నుంచైనా పోటీ చేసే హక్కు ఉందని అన్నారు.

## ఈ నెల 9న వెంకటగిరిలో 'రా కదలిరా' సభ వాయిదా...

● రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ రా కదలిరా సభలు ● ఈ నెల 9న వెంకటగిరి, ఆళ్లగడ్డలో సభలు ● అదే రోజు ఉదయం ఈసీని కలవనున్న చంద్రబాబు, పవన్ ● వెంకటగిరి సభ వాయిదా... ఆళ్లగడ్డ సభ యథాతథం



**విజయవాడ, కలంకౌంటర్ :** ఏపీలో ఎన్నికలు సమీపిస్తుండడంతో రా కదలిరా పేరిట టీడీపీ రాష్ట్రవ్యాప్తంగా సభలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. టీడీపీ అధినేత చంద్రబాబు నిన్న కనిగిరిలో 'రా కదలిరా' సభకు హాజరై వైసీపీ నేతలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కొన్ని సభలకు చంద్రబాబుతో పాటు పవన్ కల్యాణ్ కూడా హాజరుకానున్నారు. ఈ క్రమంలో జనవరి 9న వెంకటగిరిలో సభ ఏర్పాటు చేశారు. అయితే అదే రోజున కేంద్ర ఎన్నికల సంఘం ఏపీకి వస్తోంది. దాంతో చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఎన్నికల సంఘాన్ని కలవాలని నిర్ణయించుకున్నారు. ఏపీలో ఓట్ల అవకతవకలు జరుగుతున్నాయంటూ చంద్రబాబు, పవన్ ఈసీకి ఫిర్యాదు చేయనున్నారు. ఈ నేపథ్యంలోనే, వెంకటగిరి సభ వాయిదా వేశారు. అదే రోజు మధ్యాహ్నం ఆళ్లగడ్డలో ఏర్పాటు చేసిన రా కదలిరా సభ యథాతథంగా జరగనుంది.



# దేశంలో అత్యధిక పెన్షన్ లు ఇచ్చే రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మంత్రి ఆదిమూలపు సురేష్




**పొన్నలూరు,కలంకౌంటర్ :** దేశంలో అత్యధిక పెన్షన్ లు ఇచ్చే రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ఆ ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని మున్సిపల్ శాఖామంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. పొన్నలూరు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శనివారం నూతన పెన్షన్ కానుక కార్యక్రమంలో పాల్గొని పెన్షన్లను ఆయన చేతుల మీదుగా అందజేశారు. అంతకుముందు బస్టాండ్ సెంటర్లో పొన్నలూరు మండల వైయస్సార్సీపీ శ్రేణులు గజమాలతో మంత్రి సురేష్ కు స్వాగతం పలికారు. అక్కడి నుంచి భారీర్యాలీ గా మండల్ ఆఫీస్ వద్దకు చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన పెన్షన్ కానుక కార్యక్రమంలో పాల్గొన్నారు. కొండపి ఇన్చార్జిగా నియమించిన తర్వాత మొట్టమొదటిసారి మండలంలోకి రావడంతో వైయస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు మంత్రి సురేష్ కి పరిచయం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండా బత్తిన మాధవ, జడ్పిటిసి బెజవాడ వెంకటేశ్వర్లు, వైయస్ఆర్సీపీ కన్వీనర్ బాలకోటిరెడ్డి, జె సి ఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, మాజీ కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వర్లు, మండల వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు, రెవెన్యూ సిబ్బంది సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 2ను తక్షణమే రద్దుచేయాలి...

● తెదేపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ● జీవో నెంబర్ 2ను తక్షణమే రద్దుచేయాలి...



**కందుకూరు,కలంకౌంటర్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేత హెూదాలో పాదయాత్ర సందర్భంగా అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్లు రాష్ట్రవ్యాప్తంగా గత 26 రోజులనుండి శాంతియుత మార్గంలో నిరసన తెలియజేస్తుంటే స్పందించని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం జీవో నెంబర్ 2 తీసుకురావడం విడ్డూరంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడువారి జీతాన్ని పెంచి 10,500 రూపాయలు ఇచ్చేవారని ,హెల్పర్ల జీతాన్ని 6 వేల రూపాయలు పెంచి అంగన్వాడీలను ఆదుకున్న విషయాన్ని మోషే గుర్తుచేశారు. 2019 ఎన్నికల సమయంలో జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీలను ఆదుకుంటానని , పర్మినెంట్ ఉద్యోగులకు వచ్చే అలవెన్సులు కల్పిస్తామని హామీ ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను విస్మరించి అంగన్వాడీలకు జగన్ మోహన్ రెడ్డి మొండిచెయ్యి చూపించారని మోషే విమర్శించారు. 2024 సంవత్సరంలో తెలుగుదేశం , జనసేన ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అంగన్వాడీలను ఆదుకుంటామని నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చిన విషయాన్ని మోషే మీడియాకు తెలియజేశారు. అంగన్వాడీలు చేస్తున్న ఉద్యమాన్ని అణచివేయడం కోసం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 2ను తక్షణమే వెనక్కితీసుకోవాలని లేని పక్షంలో అంగన్వాడీలు చేస్తున్న ఉధ్యమానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని మోషే హెచ్చరించారు.

# వెల్లంపల్లి శ్రీనివాస్ ను కలిసిన సెంట్రల్ నియోజకవర్గం కార్పొరేటర్లు

● ముఖ్య నాయకులు సంపూర్ణ సహకారం అందిస్తామని స్పష్టం





**విజయవాడ,కలంకౌంటర్ :** విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఇన్ చార్జ్ గా నియమితులైన మాజీ మంత్రి, పశ్చిమ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ ను సెంట్రల్ డివిజన్ ల కార్పోరేటర్ లు, ముఖ్య నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు, ఎన్టీఆర్ జిల్లా వైసీపీ కార్యాలయంలో వెల్లంపల్లి శ్రీనివాస్ ను డిప్యూటీ మేయర్, 58వ డివిజన్ కార్పోరేటర్ అవుతు శ్రీ శైలజ శ్రీనివాస్ రెడ్డి, 59వ డివిజన్ కార్పోరేటర్ ఎండీ షాహినా సుల్తానా హాఫీజుల్లా, ఇతర కార్పోరేటర్ లు కలసి, సత్కరించారు. సెంట్రల్ నియోజకవర్గంలో బారీ మెజార్టీతో గెలిపించి జగనన్నకు కానుకగా ఇస్తామని కలసిన వారు స్పష్టంగా చెప్పారు.ఎన్టీఆర్ జిల్లా ఎమ్మెల్సీ జనాబ్ ఎండీ రుహుల్లా, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి ఉన్నారు.

# ఎ. పి సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ వారి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి - మాజీ మంత్రి కొల్లు రవీంద్ర




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** గత 18 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మద్దతు తెలియజేసిన కొల్లు రవీంద్ర. ఈ ముఖ్యమంత్రి పరిపాలనలో అన్ని వ్యవస్థలు కూడా భ్రష్టు పట్టిపోయాయి. సమ్మె చేస్తున్న వారి సమస్యలను పట్టించుకోకుండా ఎస్మా ప్రకటించడం ఈ ముఖ్యమంత్రి విధానం ఏంటో తెలియజేస్తుంది. రాబోయే తరానికి బావి భారత పౌరుడిగా తీర్చిదిద్దే ఉపవాసం ఈ విధమైన దుస్థితి తీసుకురావడం బాధాకరం. రాష్ట్రంలో 13 లక్షల కోట్లు అప్పులు చేశాడు. సర్వీస్ విధానంలో సేవలు చేస్తున్న వర్గాలను కూడా అన్యాయం చేయలేని అసమర్ధుడు ఈ జగన్ రెడ్డి. తక్షణమే వారిని పిలిపించి వారు అడిగిన సరైన డిమాండ్ల ను పరిష్కరించాలి.

# డీఎస్పీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఐజీ పాల్ రాజ్




**ఒంగోలు, కలంకౌంటర్ :** ఒంగోలు లోని డిఎస్పీ కార్యాలయాన్ని గుంటూరు రేంజ్ ఐజి పాల్ రాజ్ తనిఖీ చేశారు. ఒంగోలుకు వచ్చిన ఆయన జిల్లా ఎస్పీ మల్లికా గార్గ్ తో పాటు డిఎస్పీ కార్యాలయానికి రాగా, డిఎస్పీ నారాయణస్వామి రెడ్డి శుక్రవారం స్వాగతం పలికారు. అనంతరం డిఎస్పి కార్యాలయంలోని రికార్డులను ఐజి పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. అలాగే సబ్ డివిజన్ పరిధిలో గల శాంతిభద్రతల స్థితిగతులను డిఎస్పీ వివరించారు.

# దేశంలోని ఎక్కువ మంది కి పెన్షన్లు అందజేస్తున్న ఏకైక రాష్ట్ర ఆంధ్ర ప్రదేశ్ - ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి

● వైఎస్ఆర్ పించన్ కానుక కార్యక్రమంలో పెన్షన్లు అందజేసిన ఎమ్మెల్యే




**కందుకూరు,కలంకౌంటర్ :** వాలేటివారిపాలెం మండల పరిషత్ స్కూల్ ఆవరణంలో ఏర్పాటు చేసిన సామాజిక పెన్షన్ 3000 పెంచిన కార్యక్రమంలో వచ్చిన కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోని ఎక్కువ మందికి పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని , ఆ ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. తప్పను – మడమ తిప్పను. ఇది మహానేత రాజన్న మాట.ఆ మాట నుంచి ఆ ఆలోచనలు నుంచి ఆ నమ్మకం నుంచి ఆ పట్టుదల నుంచి పుట్టినవాడే సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి అన్నారు. భారతదేశంలోఎక్కువ పింఛన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అని అన్నారు. భారతదేశంలోఎక్కువ మందికి పింఛన్లు ఇస్తున్న రాష్ట్రం కూడా ఆంధ్రప్రదేశ్ అని చెప్పిన ఎమ్మెల్యే.పింఛన్ రూ.3 వేలు పెంపు సందర్భంగా ప్రజలందరీ ఆశీస్సులతోనే ఇదంతా చేయగలుగుతున్నాను.మన ప్రభుత్వంలో ఇప్పటి వరకూ 28.35 లక్షల కొత్త పింఛన్లు ఇచ్చామని ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి అన్నారు. ఇప్పుడు ఆదివారమైనా పండుగల సెలవైనా ఒకటో తేదీనే.. వాలంటీర్ ద్వారా మీ ఇంటికే పింఛన్ ఇస్తున్నారుఅని ఎమ్మెల్యే అన్నారు. కరోనా కష్టకాలంలో కూడా ప్రపంచం మొత్తం అల్లాడిపోయిన మన జగనన్న ప్రభుత్వంలో అందరికీ ఒకటో తారీకు వాళ్ల ఇంటి తలుపు తట్టి మరీ పెన్షన్ అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుంది అన్న మహీధర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ డి ఓ పద్మజ, వలేటివారిపాలెం మండల వైఎస్ఆర్సిపి నాయకులు,రెవెన్యూ సిబ్బంది,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



తిరువూరు అయ్యప్ప స్వామి ఆలయం వద్ద ఆదివారం జరిగే మాజీ సిఎం చంద్రబాబు నాయుడు బహిరంగ సభకు నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు. విజయవాడ పార్లమెంటు నియోజకవర్గ స్థాయిలో జరిగే ఈ సభకు లక్ష మంది జనం వస్తారని అంచనా వేశారు.

–తిరువూరు,కలంకౌంటర్ :



నందివాడ మండలం అరిపిరాల గ్రామంలో జరుగుతున్న "బాబు సూరిటీ భవిష్యత్తు గ్యారంటీ" కార్యక్రమంలో మాజీ మంత్రి పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర ,మాజీ శాసన సభ్యులు రావి వెంకటేశ్వరరావు ,గుడివాడ ఇంఛార్జి వెనిగండ్ల రాము , మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన, టీడీపీ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

–గుడివాడ,కలంకౌంటర్ :




## సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల ఆందోళన

–తిరుపతి,కలంకౌంటర్ :

# అప్పన్న కొండపై భక్తజన సముద్రం

● వైభవంగా స్వాతినక్షత్ర హెూమం ● ఘనంగా నృసింహ దీక్షలు విరమణ.. ● ఆలయవర్గాలు విశేష ఏర్పాట్లు ● ఇఓ శ్రీనివాసమూర్తి





**సింహాచలం,కలంకౌంటర్ :** సింహగిరి భక్తజన సంద్రంగా మారింది. దక్షిణ భారత దేశంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీవరహా లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో భక్తుల కోలాహలం నెలకొంది. శనివారం పలు ఆర్జిత సేవలు, నృసింహ దీక్షల విరమణతో శోభాయమానంగా నిలిచింది. భక్తుల హరి నామస్మరణతో సింహగిరి పులకరించింది. సింహాద్రినాధుడు జన్మనక్షత్రం స్వాతి పురస్కరించుకుని తెల్లవారుజామునే సింహగిరిపై ప్రభాత ఆరాధానలు పూర్తిచేశారు. తదుపరి సుదర్శన స్వామిని ఆలయ ఆస్తాన మండపంలో ఆశీనులను చేసి కలశారాధన, మండపం, బింభారాధనలు పూర్తి చేశారు. అనంతరం భక్తులచే నృసింహ స్వామి అష్టోత్తర శతనామావళి పూజ చేయించారు. సింహాద్రినాధుడునకు భక్తులు పూజలు గావించారు. ఇక అగ్ని ప్రతిష్టాపన, పంచ శుక్తాలు, నృసింహ సుదర్శన మూలమంత్రాలు అవహనం గావించారు. మహా పూర్ణాహుతి పూర్తి చేసి కలశతో ఆలయ ప్రదక్షిణ గావించారు. అందులో పవిత్ర జలాలను భక్తులకు ప్రోక్షణ గావించారు. భక్తులకు వేదపండితుల ఆశీర్వాదం అందజేసి యజ్ఞప్రసాద వితరణ గాధించారని ఆలయ కార్య నిర్వహణ అధికారి. ఈవో ఎస్. శ్రీనివాసమూర్తి, తెలియజేశారు ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీను బాబు, దీనేష్ రాజు, సువాడ శ్రీదేవి శ్రీదేవి వర్మ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. సింహగిరిపై నృసింహ దీక్షలు భక్తులు విరమించారు. ఆలయ గోకులం ప్రక్కన ప్రత్యేక వేదిక ఏర్పాటు చేశారు. దీక్షలు ధరించిన భక్తులు తొలుత సింహాద్రినాధుడిని దర్శించుకుని అనంతరం తమ తిరుముడులు అర్చక స్వామిలకు సమర్పించారు. భక్తులకు వసతి, భోజనం, రవాణా, తదితర సదుపాయాలు ఉచితంగా కల్పించారు. ఈవో ఎస్, శ్రీనివాసమూర్తి ప్రత్యేకంగా దీక్షాపరులను స్వాగతించి వారికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పర్యవేక్షించారు. సింహాద్రినాధుడిని దీక్షల విరమణలలో పాల్గొన్న వారికి అవసరమైన సహకారం అందించారు. ఆలయ ఆస్థాన మండపంలో ఘనంగా శాంతి కళ్యాణం నిర్వహించారు. శనివారం ఆపై ఆర్జిత సేవల నిర్వహణ, నృసింహదీక్షల విరమణతో సింహగిరిపై పెద్ద ఎత్తున భక్తుల కోలాహలం కనిపించింది కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు ధర్మకర్త మండల సభ్యులు గంట శీనుబాబు తదితరులు పాల్గొన్నారు. సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో నిరంతరం స్వామి, అమ్మవార్లకు జరిగే అలంకరణలు అత్యంత మహిమాన్వితమనీ ఆలయ ఈవో ఎస్ శ్రీనివాస్ మూర్తి అన్నారు.

**అలాగే ఆలయ ఆవరణలో ఈవో చేతుల మీద క్యాలెండర్ ఆవిష్కరణ..** సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు ప్రతీ ఏటా మాదిరిగానే సింహాద్రి నాథుడు అలంకరణలతో ప్రత్యేకంగా రూపొందించిన 2024 క్యాలెండర్ ను శనివారం ఈవో చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈవో శ్రీనివాస్ మూర్తి మాట్లాడుతూ నిత్యం దైవారాధన లో ఉంటూ స్వామిను సేవించుకోవడం ,ప్రతి ఏటా స్వామి అలంకరణలతో క్యాలెండర్ రూపకల్పన చేసి భక్తులకు ఉచితముగా అందచేయడము అభినందనీయమన్నారు. ఈ విధంగా స్వామి అలంకరణలను చేరువ చేయడం వల్ల భక్తుల్లో ఆధ్యాత్మిక భక్తి భావం పెరుగుతుందన్నారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త , దివంగత నేత పూసపాటి ఆనంద గజపతిరాజు సతీమణి సుధా గజపతి, కుమార్తె ఊర్మిళా గజపతిరాజు, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సుజాత. ఈఈ శ్రీనివాసరాజు ఆలయఏఈఓ భ్రమరాంబ పర్యవేక్షణ అధికారి రమణ పిల్లాశ్రీను పిఆర్ఓ నాయుడు తదితరులు పాల్గొని స్వామి అలంకరణలతో కూడిన క్యాలెండర్ బాగుందని శ్రీను బాబు ను ప్రశంసించారు.

# చేనేత, హస్తకళల క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి అమర్నాథ్



**విశాఖపట్నం,కలంకౌంటర్ :** విశాఖపట్నంలో చేనేత, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చేనేత, హస్తకళల క్యాలెండర్ 2024ను శనివారం ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ (లేపాక్షి), రాష్ట్ర చేనేత కార్మికుల సహకార సంస్థ (అప్కో )ఉమ్మడి ప్రయత్నంగా దీనిని రూపొందించారు. ఈ ప్రత్యేకమైన క్యాలెండర్‌లో ఆంధ్రప్రదేశ్‌లోని విభిన్న చేనేత హస్తకళల వారసత్వాన్ని హైలైట్ చేస్తూ ప్రతి పేజీలో చిత్రాలు ఉన్నాయి. ప్రతి పేజీలోని క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేయడం ద్వారా, వినియోగదారులు వాటిని ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌ల నుండి కొనుగోలు చేయడానికి అవసరమైన లింక్‌లు, వివరణాత్మక సమాచారాన్ని యాక్సెస్ చేస్తారు. మంత్రి అమర్‌నాథ్ క్యాలెండర్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ఇది సంప్రదాయం, సాంకేతికతల అందమైన కలయిక అన్నారు. స్థానిక కళాకారులకు మద్దతు ఇస్తూ మన సాంస్కృతిక వారసత్వాన్ని నిలుపుకుంటూ, ఆంధ్రప్రదేశ్ యొక్క సాంస్కృతిక గొప్పతనాన్ని ప్రోత్సహించడంలో ప్రభుత్వం నిబద్ధతతో వ్యవహరిస్తోందన్నారు.

# అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగం జగన్ రెడ్డి అరాచక పాలనకు పరాకాష్ఠ

● తక్షణమే జీవో 2 ఉపసంహరించుకోవాలి ● అంగన్వాడీల కన్నీటిలో జగన్ రెడ్డి ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయం ●-కె. అచ్చెన్నాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు

**విజయవాడ, కలంకౌంటర్ :** అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగం జగన్ రెడ్డి నిరంకుశ పాలనకు, పెత్తందారీ పోకడలకు నిదర్శనం. ఎస్మా ప్రయోగిస్తూ సమ్మె నిషేధించడానికి రాష్ట్రమేమైనా జగన్ రెడ్డి జాగీరా? ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుంది. అంగన్వాడీలు సమ్మె చేస్తున్నదే జీతాల పెంపుపై అయినప్పుడు సమ్మె చేసిన కాలానికి వేతనాలు తగ్గించడడమేంటి జగన్ రెడ్డీ? ఉన్న వ్యవస్థ భరించలేనప్పుడు విప్లవం పుడుతుంది. రాష్ట్రంలో జరుగుతోన్నది అదే. అరచేతిని అడ్డుపెట్టి సూర్యుడిని ఆపలేరు. జీవోలతో అంగన్వాడీల న్యాయపోరాటాన్ని అడ్డుకోలేరు.. తక్షణమే జీవో నెంబర్ 2ను ఉపసంహరించుకోవాలి. అంగన్వాడీల పోరాటానికి తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతోంది. అంతిమ విజయం అంగన్వాడీలదే. ఒక్కో అంగన్వాడీ కార్యకర్త అపరకాళిగా మారి జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని భస్మంచేయడం ఖాయం.

# పేర్ని కిట్టు ను ఆశీర్వదించాలని మేయర్ ప్రచారం







**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి గా పేర్ని కిట్టు ను ఆశీర్వదించాలని కోరుతూ మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ స్థానిక 43 వ డివిజన్ లో ప్రచారం చేశారు.

# నారాదారి అడ్డదారి : ఎంపీ విజయసాయి రెడ్డి



**విజయవాడ, కలంకౌంటర్ :** రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కోలేక చంద్రబాబు అడ్డదారులు వెతుక్కుంటున్నాడని, అధికార దాహంతో కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నాడని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా శనివారం పలు అంశాలు వెల్లడించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు తన మనుషులు ద్వారా చంద్రబాబు నడిపిస్తున్నాడని, అవసరమైనప్పుడల్లా పార్టీలకు ఇం"ధనం", ప్రత్యేక విమాన సేవలు అందిస్తున్నాడని తెలిపారు. నాడు కాంగ్రెస్ ద్వారా జగన్మోహన్ రెడ్డి పై అక్రమ కేసులు బనాయించాడని గుర్తుచేశారు.

**సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు నడపాలి..** దేశ నలుమూలల నుండి సంక్రాంతికి తెలుగువారు తమ సొంత గ్రామాలకు చేరుకుంటారని, ఈ మేరకు రైల్వే మంత్రిత్వ శాఖ ఏపీకి ప్రత్యేక రైళ్లు నడపాలని కోరారు. హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు, ముంబాయి వంటి మహా నగరాల నుండి స్వగ్రామాలకు చేరుకుంటారని, ప్రత్యేక రైళ్లు నడపడం ద్వారా ప్రజలు సౌకర్యం కలగడంతో పాటు రైల్వేకు పెద్ద ఎత్తున ఆదాయం సమకూరుతుందని అన్నారు.

**కమిట్ మెంట్ ఉన్న నాయకుడు జగన్..** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కమిట్ అయ్యారంటే ఆ సంక్షేమ ఫలాలు, అభివృద్ధి ఫలాలు తప్పక అందుతాయని రాష్ట్ర ప్రజలకు తెలుసని విజయసాయి రెడ్డి అన్నారు. చేతల నాయకుడు ముఖ్యమంత్రిగా ఉండడంతో ఆంధ్రప్రదేశ్ కు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అన్నారు

# మాది ఫ్రెండ్లీ పారిశ్రామిక విధానం

● హైదరాబాద్ తరహా రాష్ట్రమంతటా అభివృద్ధి ● కొత్తగా ఫార్మా విలేజీలు ● అన్ని రంగాల పరిశ్రమలకు ప్రోత్సహం ● సీఐఐ ప్రతినిధులతో సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,జనవరి 6 (వార్తాప్రభ) :** 2050 నాటికి తెలంగాణ అంతటా పారిశ్రామిక వృద్ధి జరగాలనే భవిష్యత్తు లక్ష్యంతో మెగా మాస్టర్ పాలసీ రూపక ల్పన చేస్తామనిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం సెక్రెటేరియట్లో భారత పారిశ్రామిక సమా ఖ్య (సీఐఐ) ప్రతినిధులతో ఆయన సమావేశమ య్యారు. తెలంగాణ ప్రాంతంలో 1994 నుంచి 2004 వరకు పరిశ్రమల అభివృద్ధికి అనుసరించిన ఫార్ములా ఒక తీరుగా ఉంటే.. 2004 నుంచి 2014 వరకు అది మరో మెట్టుకు చేరుకుందని తెలిపా రు. రాబోయే రోజుల్లో ఇది అత్యున్నత వృద్ధి దశకు(నెక్స్ట్ లెవల్ డెవెలప్ మెంట్) చేరుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పరిశ్రమల అభివృద్ధికి.. పెట్టు బడులను ఆహ్వానించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ఫ్రెండీ పాలసీని అనుసరిస్తుందన్నారు సీఎం. పారిశ్రామిక అభివృద్ధి విషయంలో అపోహలు, అనుమానాలకు తావు లేదని అన్నారు. పారిశ్రామికవేత్తలు తెలంగాణలో పెట్టే ప్రతి పైసా పెట్టుబడికి రక్షణ కల్పిస్తామని, అంతకం తకు విలువ కూడా ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రజల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల ప్రయోజనాలకే పెద్దపీట వేస్తుందనే ఆలోచనలకు భిన్నంగా కొత్త పాలసీని తమ ప్రభుత్వం అనుసరిస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఒక్కచోటే పారిశ్రామిక అభివృద్ధి కేంద్రీకృతం కాకుండా.. తెలంగాణ లోని అన్ని ప్రాంతాలు హైదరాబాద్ తరహాలోనే అభివృద్ధి చెందాలనే ఆకాంక్షను వ్యక్తపరిచారు. గ్రామీణ ప్రాంతాలకు పరిశ్రమలు విస్తరిం చాలనేది తమ లక్ష్యమని అన్నారు. నగరాలు, పట్టణాల్లో అభివృద్ధి ఫలాలు, పెట్టుబడులతోనే గ్రామాలు, గ్రామీణ ప్రాంతాల సౌభాగ్యం, సంక్షేమం కూడా ముడిపడి ఉంటుందని అన్నారు. పారిశ్రామికంగా అన్ని రంగాలు అభివృద్ధి చెందేలా ఫ్రెండ్లీ పాలసీని అమలు చేసేందుకు ఔత్సాహికులు, పారిశ్రామికవేత్తలు సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ పాలసీలో భాగంగా తెలంగాణను మూడు క్లస్టర్లుగా విభజించనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ అవుటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) లోపల అర్బన్ క్లస్టర్, ఓఆర్ఆర్ తర్వాత రీజనల్ రింగ్ రోడ్డు వరకు మధ్యలో ఉన్న ప్రాంతం సెమీ అర్బన్ క్లస్టర్ గా, రీజనల్ రింగ్ రోడ్డు తర్వాత చుట్టూరా ఉన్న ప్రాంతాన్ని రూరల్ క్లస్టర్ గా గుర్తించి పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. ఫార్మాసిటీ విషయంలో ప్రభుత్వానికి స్పష్టమైన ఆలోచనలు ఉన్నాయని తెలిపారు. ఫార్మాసిటీగా కాకుండా ఫార్మా విలేజీలను డెవెలప్ చేస్తామన్నారు. ఓఆర్ఆర్ పై 14 రేడియల్ రోడ్లు ఉన్నాయని, వీటికి 12 జాతీయ రహదారుల కనెక్టివిటీ ఉందని.. వీటికి అందుబాటులో ఉండేలా దాదాపు వెయ్యి నుంచి 3 వేల ఎకరాలకో ఫార్మా విలేజీని అభివృద్ధి చేస్తామని అన్నారు.






Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com